ప్రజాశక్తి
గురువారం 5 అక్టోబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

### కార్మిక ఉద్యమాలపై

# నిర్బంధం ఆపాలి

- లేకపోతే తగిన మూల్యం చెల్లించాల్సిందే..
- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడుతున్న ఉద్యోగులు, కార్మికులపై నిర్బంధాన్ని ఆపకుంటే రాబోయే కాలంలో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వర రావు తెలిపారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అధ్యక్షతన ఆఫీస్ బేరర్ల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అంగన్‌వాడీలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, ఉద్యోగులు ఓపిఎస్‌ను అమలుచేయాలని శాంతియుతంగా పోరాడుతుంటే ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేలా ముందస్తు అరెస్టులు చేయడం నియంతను తలపిస్తుందన్నారు. మగ పోలీసులు మహిళల ఇళ్ళకు వెళ్ళి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. మాట తప్పను మడమ తిప్పను అంటున్న జగన్మోహన్‌రెడ్డి ఇచ్చి హామీలు అమలుచేయక పోవడాన్ని ఏమనాలో చెప్పాలన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న క్లాప్ మిత్రలకు 12 నుంచి 24నెలలు జీతాలు బకాయిలు ఉంటే ఎలా బతకాలని ప్రశ్నించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు నుండి జీతాలు చెల్లించినట్లు డబ్బా కొట్టుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. జీతాలు రాక నూటికి 90శాతం దళితులైన క్లాప్ మిత్రల భార్యా బిడ్డలు పస్తులతో అలమటిస్తున్నారని, వెంటనే జీతాలు చెల్లించాలన్నారు. జిల్లాలో ఉపాధి కల్పించటంలో ఆసరాగా ఉన్న ▶ 2లో

# విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు

- విష జ్వరాలు, జలుబులతో ఆసుపత్రులు కిటకిట
- ప్రచార సభలకే పరిమితమైన జగనన్న ఆరోగ్య సురక్ష

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

**వాతావరణంలో మార్పులతో సీజనల్ వ్యాధులు మళ్లీ విజృంభిస్తున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో విషజ్వరాలు పెరుగుతున్నాయి. తాగునీటి వనరులు కలుషితమవడం వల్ల జలుబులు సోకేవారి సంఖ్య భారీగానే ఉంది. ఊళ్లలో సగం మంది ఏదో ఒక అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యశాలల్లో డాక్టర్లు, మందుల కొరత వల్ల జనం అనివార్యంగా ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్నారు. ఇప్పుడు జ్వరపీడితులు, డెంగీ బాధితులు ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. చాలామందికి విషజ్వరాలతో ప్లేట్‌లెట్స్ పడిపోతున్నాయి. పరీక్షలకే రోజుకు వెయ్యిరూపాయలు వరకూ పెట్టాల్సి వస్తోంది.**

ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరుతో అధికారులు, పాలకపక్ష నేతలు సభలు పెడుతున్నారు. అక్కడ వైద్యం కన్నా ఉపన్యాసాలు, ప్రచార కార్యక్రమాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. వాలంటీర్లు మొదలు, వైద్య సిబ్బంది. సచివాలయంలో ఉండే సిబ్బందితోనే ఈ సభలు నిండిపోతున్నాయి. వాస్తవంగా ఏదోరకమైన ఆరోగ్య సమస్యతో ఉండేవాళ్లు గ్రామాల్లో ఉండే ఆర్‌ఎంపీలను కలుస్తున్నారు. అక్కడ తగ్గకుంటే పట్టణాలకు పరుగులు తీస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎక్కడా పరీక్షలు చేసే పరిస్థితి లేదు. ఏదో జ్వరం చూసి పారాసెట్‌మాల్ వంటివి ఇచ్చి పంపుతున్నారు. పట్టణ కేంద్రాలు, తాలూకా కేంద్రాల్లో వుండే ప్రభుత్వాసుపత్రుల్లో కొంత మేరకు వైద్యం అందుతున్నా.. మండల కేంద్రాల్లో దాదాపుగా ప్రభుత్వ వైద్యం ఎండమావిగానే ఉంది. ఇప్పుడు ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష పేరుతో సర్వేలు, సమాచారం పంపడం, నివేదికలతోనే కాలం గడుస్తోంది. నిరంతరం వైద్యశాఖ అధికారులు నిర్వహించే వీడియో కాన్ఫరెన్సులతో వైద్యుల కాలం గడిచిపోతోంది. సమావేశాలతోనే సగం కాలం గడుస్తోంది. ఉదయాన్నే ఆసుపత్రులకు వెళ్లి రోగులను చూసే పరిస్థితి కూడా ఉన్న కొద్దిమంది వైద్యులకు కనిపించడం లేదు. దీంతో రోగులు ఆర్‌ఎంపీల వద్దకే పోతున్నారు. అక్కడ ప్రాథమిక వైద్యం అందిస్తున్నారు. జ్వరాలు రెండు, మూడు రోజులు తగ్గకుంటే రక్తపరీక్షలు చేయించుకోవాలని చెబుతున్నారు. ఒంగోలు పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రులన్నీ కిటకిటలాడుతున్నాయి. పిల్లల ఆసుపత్రుల పరిస్థితి చెప్పే పరిస్థితి లేదు. పిల్లల్లోనూ జ్వరాలు, జలుబులు ఎక్కువగా ఉన్నాయి. నియోజకవర్గ కేంద్రాల్లో ఉండే ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నాయి. వారం, పది రోజుల నుంచీ జ్వరాలు ఎక్కువగా వ్యాపిస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం వైద్యం అందించే పరిస్థితి లేదు. వైద్యులు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉంచితే పేదలకు మేలు జరుగుతుంది. ప్రస్తుతం వైరల్ ఫీవర్లతో పాటు డెంగీ కేసులు పెరుగుతున్నాయి. దోమల నివారణకూ చర్యలు కనిపించడం లేదు. పంచాయతీల్లోనూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి. అలా కాకుండా కేవలం ప్రచార కార్యక్రమాలతో కాలం గడిపితే ప్రయోజనం ఉండదు.

ర్యాలీలో పాల్గొన్న ఉగ్ర నరసింహారెడ్డి

## వైసిపికి చరమగీతం పాడాలి..

మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి ఉగ్ర

▶ మెయిన్ 5లో

అధికారులతో మాట్లాడుతున్న జేసీ శ్రీనివాసులు

# శంకుస్థాపనకే ఆక్వా పార్కు పరిమితం

- 280 ఎకరాల్లో ఏర్పాటుకు ప్రతిపాదనలు
- తన వాటా ధనం మంజూరు చేయని రాష్ట్రప్రభుత్వం
- భూ బదలాయింపులోనూ జాప్యం
- ముందుకు సాగని పనులు

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

రాష్ట్రప్రభుత్వం తగిన విధంగా నిధులు మంజూరు చేయని కారణంగా నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో అభివృద్ధి ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా జిల్లాలో ఆక్వా రంగానికి మరింత చేయూతనివ్వడం ద్వారా ఆక్వా రైతులను మేలుచేసే పలు పథకాలను అందుబాటులోకి తేవాలని భావించారు. ఈ మేరకు జిల్లాలోని నిజాంపట్నం మండలం దిండి వద్ద 280 ఎకరాల్లో ఆక్వా పార్కును ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజనల ద్వారా ఆక్వా పార్కు కోసం రూ.250 కోట్లను కేటాయించారు. ఇందుకు రాష్ట్రప్రభుత్వం తన వాటా ధనం మంజూరు చేయని కారణంగా పార్కు పనులు ముందుకు సాగలేదు. దీంతో పాటు పార్కు కోసం కేటాయించిన భూములు రెవెన్యూ శాఖ నుంచి మత్స్యశాఖకు బదలాయింపులో జాప్యం

ఆక్వా పార్కు నమూనాను పరిశీలిస్తున్న సిఎం జగన్ (ఫైల్)

నెలకొంది. ఈ ఏడాది మేలో ముఖ్యమంత్రి జగన్ నిజాంపట్నం వచ్చిన సందర్భంలో ఆక్వాపార్కుకు శంకుస్థాపన చేయాలని నిర్ణయించారు. నిధుల కొరత కారణంగా పార్కు ప్రాజెక్టు వ్యయాన్ని రూ.88 కోట్లకు కుదించారు. ఇందులో కేంద్రం వాటా ధనం రూ.53 కోట్లు కాగా రాష్ట్రం వాటా రూ.35 కోట్లుగా ఉంది. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన ద్వారా చేపట్టిన ఈ పార్కు ద్వారా పీతలు, పండుగప్పలు, రొయ్యల హేచరీలు, సముద్ర ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ కేంద్రం, నీటి శుద్ధి కేంద్రం నిర్మించాలని ప్రతిపాదనలు చేశారు. జిల్లాలోని బాపట్ల, చీరాల, వేటపాలెం, చినగంజాం, నిజాంపట్నం, రేపల్లె, భట్టిప్రోలు, నగరం తదితర ప్రాంతాల్లో దాదాపు 25 వేల ఎకరాల్లో రైతులు ఆక్వా సాగు చేస్తున్నారు. జిల్లాలో వెనామీ రకం సాగు ▶ 2లో

# 2 రోజుల్లో నివేదిక ఇవ్వండి

- అవినీతితో సంబంధం ఉన్న వారిని 2 వారాల్లో గుర్తించాలి
- అధికారులకు జేసీ కె.శ్రీనివాసులు ఆదేశం

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

నకిలీ డాక్యుమెంట్లతో భూకబ్జాలకు పాల్పడుతున్నట్లు నమోదైన కేసులో రెండు రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కేసులోని బాధితులు ఒంగోలు సమీపంలోని వారైతే శనివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రకాశం భవనంలో తనకు, మార్కాపురంలో సబ్ కలెక్టర్‌కు, కనిగిరిలో ఆర్డీవోకు రాతపూర్వకంగా తెలియజేయాలని ఆయన కోరారు. స్థానిక జెసి ఛాంబర్‌లో సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారులు బుధవారం సమావేశమయ్యారు. జేసీ మాట్లాడుతూ స్వాధీనం చేసుకున్న స్టాంపు పేపర్లు, రిజి స్ట్రేషన్ డాక్యుమెంట్లు, ధృవీ కరణ పత్రాల వాస్తవికతను (జెన్యూనిటీ) పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. సంబంధిత శాఖ నుంచే స్టాంపు పేపర్లు సరఫరా అయ్యాయా.? అనేదీ పరిశీలించాలన్నారు. ఈ ప్రక్రియలో రెవెన్యూ అధి కారులు, జిల్లా రిజిస్ట్రార్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ అవినీతితో సంబంధం ఉన్న వారందరినీ రెండు వారాలలోగా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. సమావేశంలో రిజిస్ట్రేషన్ డిఐజి లత, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, దర్శి డిఎస్‌పి అశోక్‌వర్ధన్, ఒంగోలు తహశీల్దార్ పి.మురళి, తాలూకా సిఐ భక్తవత్సలరెడ్డి, ఒంగోలు సబ్ రిజిస్ట్రార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కార్మిక ఉద్యమాలపై నిర్బంధం ఆపాలి

(మొదటిపేజీ తరువాయి)

గ్రానైట్, పలకల పరిశ్రమలు ప్రభుత్వం విధానాలతో సంక్షోభంలో కూరుకుపోయాయన్నారు. తగిన రాయితీలు ఇచ్చి పరిశ్రమలను నిలబెట్టి ఉపాధి భద్రత కల్పించటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఫలితంగా కార్మికులు ఉపాధి పోయి రోడ్డున పడుతన్నారని, ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలను ఉధతం చేస్తామన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు, జివి కొండారెడ్డి, పి.కల్పన, టి.రంగారావు, డికెఎం రఫీ కె.మాల్యాద్రి, బంకా సుబ్బారావు, టి.రాము. సిహెచ్.చిరంజీవి పాల్గొన్నారు.

## శంకుస్థాపనకే ఆక్వా పార్కు పరిమితం

(మొదటిపేజీ తరువాయి)

అధికంగా ఉంది. స్థానికంగా వెనామీ, టైగర్ రొయ్యలు, పీతలు, పండుగప్పల సీడ్‌ను రైతులు తమిళనాడు, పుదుచ్చేరిలకు వెళ్ళి తెచ్చుకుంటున్నారు. ఈ కారణంగా రవాణా వ్యయం పెరిగి రైతులపై అధిక భారం పడుతోంది. రొయ్యలు, చేపలు, పీతల పంట చేతికి వచ్చాక రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేసి ఇక్కడ నుంచి చెన్నై, కృష్ణపట్నం, కాకినాడ తదితర ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడ ప్రాసెసింగ్ చేసి ఎగుమతులు చేస్తున్నారు. జిల్లాలోని దిండి ప్రాంతంలో ఆక్వా పార్కు ఏర్పాటు ద్వారా స్థానికంగా సీడ్ దొరకడంతో పాటు, ప్రాసెసింగ్ యూనిట్లు అందుబాటులోకి వస్తాయని భావించారు. రైతులకు కూడా తక్కువ ధరలకు సీడ్ లభిస్తుంది. రైతులకు ఖర్చులు తగ్గుతాయి. పార్కు ఏర్పాటుతో జిల్లాలో ఆక్వా సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అనేక అవాంతరాల మధ్య ఈ ఏడాది మే 16న నిజాంపట్నం వచ్చిన ముఖ్యమంత్రి జగన్ ఆక్వా పార్కు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత దిండి ప్రాంతాన్ని పర్యాటకంగా కూడా అభివృద్ధి చేయాలన్న ప్రతిపాదనలు వచ్చాయి. ఈ మేరకు ఆక్వా పార్కు కు కేటాయించిన భూమి నుంచి 50 ఎకరాలు పర్యాటక శాఖకు బదలాయించాలని ఉత్తర్వులు వచ్చాయి. ఈ మేరకు రెవెన్యూ అధికారులు భూమి విభజన చేసి సరిహద్దులు నిర్ణయించి, ఆక్వా పార్కుకు, పర్యాటక శాఖకు అప్పజెప్పాలి. ఈ విషయంలో జాప్యం నెలకొంది. ఈ విభజన పనులు పూర్తి అయితే టెండర్లు పిలిచే అవకాశం ఉంటుంది. కేంద్ర నిధులు ఉన్నప్పటికీ రాష్ట్రం నుంచి నిధుల లభ్యతపై అనేక సందేహాలు ఉన్నాయి. పలు పనుల కోసం టెండర్లు పిలుస్తున్నా కాంట్రాక్టర్లు రాని పరిస్థితి ఉంది. టెండర్లు పూర్తి అయిన పనులు కూడా కాంట్రాక్టర్లు చేపట్టని దుస్థితి కూడా ఉంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అయినా జిల్లాలోని ఆక్వా రైతులకు మేలు చేసే ఆక్వా పార్కు పనులు చేపట్టాలని కోరుతున్నారు.

# రోగులను అలాగే వదిలేస్తారా..!

- ఇలాగైతే ప్రయోజనమేంటి..?
- వాలంటీర్లపై కలెక్టర్ ఆగ్రహం

**ప్రజాశక్తి-టంగుటూరు**

వైద్య శిబిరానికి వచ్చిన రోగులను పట్టించుకోకుండా అలాగే వదిలేస్తారా.. అలాగైతే వైద్య శిబిరం ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఏమిటని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వైద్యులు, వాలంటీర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఆలకూరపాడు రోడ్డులోని భాష్యం హై స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని కలెక్టర్ బుధవారం సందర్శించారు.కలెక్టర్ శిబిరంలోనికి వచ్చే సమయానికి వైద్య పరీక్షల కౌంటర్లకు దూరంగా ఓ ముస్లిం వద్ధుడు కూర్చుని ఉండటాన్ని కలెక్టర్ గమనించారు. ఆయన వద్దకు వెళ్లి సమస్య ఏమిటని అడిగారు. తమ వాళ్లు బయటకు వెళ్లారుని వారు వచ్చిన తర్వాత చూపించుకుంటానని వృద్ధుడు తెలిపాడు. దీంతో కలెక్టర్ వాలంటీర్లు ఎక్కడ అంటూ వైద్యులను ప్రశ్నించారు. పక్కనే ఉన్న ఆరోగ్య సిబ్బందితో మీరంతా కనీస పర్యవేక్షణ లేకుండా రోగులను ఇలా వదిలేస్తే ఎలా అంటూ.. వద్ధుడిని కలెక్టరే స్వయంగా పైకి లేపి వైద్య పరీక్షల కౌంటర్ వద్దకు తీసుకెళ్లారు. దీంతో ఆరోగ్య సిబ్బంది అప్రమత్తమయ్యారు. అంతలోనే వైద్య శిబిరం వద్దకు విచ్చేసిన వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబుతో కలసి శిబిరంలోని 11 కౌంటర్లును కలెక్టర్ సందర్శించారు. స్పందన, రోగుల ఆరోగ్య స్థితిపై కౌంటర్లలోని వైద్యులతో చర్చించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌లోని పౌష్టికాహారాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జి. బాలాజీ అశోక్, తహశీల్దారు కొల్లిబోయిన సంజీవరావు, ఎంపిడిఒ రత్నజ్యోతి, సిడిపిఓ మల్లేశ్వరి, ఇఒపిఆర్‌డి నర్రా జగదీష్ బాబు, ఉప తహశీల్దారు శ్రీనాథ్, వైసిపి మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, అంగన్‌వాడీ సూపర్ వైజర్ భారతి, ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది, విఒఎలు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడితో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

## పేదలకు ప్రభుత్వ భూములు పంచాలి : కెవిపిఎస్

**ప్రజాశక్తి-హనుమంతునిపాడు**

మండల పరిధిలోని పెద్ది వెంకటయ్యపల్లి అగ్రహారం రెవెన్యూ గ్రామాల్లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీనం పేదలకు పంచాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు కోరారు. పెద్ది వెంకటాయపల్లి గ్రామ సర్వేనంబర్ 1 లో 538 ఎకరాల భూ కుంభకోణం వెలుగులోకి రావడంతో ఆ భూములను బుధవారం పరిశీలించారు. అనంతరం బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్వే టనంబర్ 1 పాటు మరికొన్ని సర్వే నంబర్లలోని భూములకు స్థానికేతరుల పేరుతో బినామీ పట్టాలు మంజూరు చేసినట్లు తెలిపారు. బినామీ పట్టాలను ర్ద చేయాలన్నారు. గ్రామంలో సుమారు 150 కుటుంబాలు ఉండగా నేటికీ 70 కుటుంబాల సెంటు భూమి కూడా లేదన్నారు. అధికారులు స్పందించి అన్యాక్రాం టతమైన భూమిపై సమగ్ర విచారణ స్వాధీనం చేసుకోవాలన్నారు. బినామీ పట్టాలు రద్దు చేయకపోతే ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కత్తి ఏబు, నెహేమియా తదితరులు పాల్గొన్నారు

## మస్టర్ పాయింట్‌ను తనిఖీ చేసిన కమిషనర్

**పజాశక్తి -ఒంగోలు సబర్బన్**

నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు స్థానిక నాలుగో డివిజన్ పారిశుధ్య కార్మికుల మస్టర్ పాయింట్‌ను బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన సిబ్బంది హాజరు పట్టిలను పరిశీలించి విధులకు హాజరుకాని వారికి గైర్హాజరైనట్లుగా నమోదు చేయించారు. అనంతరం కొత్తపట్నం బస్టాండ్, అద్దంకి బస్టాండ్ , విరాట్ నగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్యం మెరుగు దలకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం గానుగుపాలెం సచివాలయాన్ని తనిఖీ చేశారు. కమిషనర్ వెంట పలువురు పారిశుధ్యం విభాగం సిబ్బంది ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే 'పొనుగుపాటి'కి నివాళి

**ప్రజాశక్తి- ఒంగోలుసబర్బన్**

దివంగత మాజీ ఎమ్మెల్యే పొనుగుపాటి కోటేశ్వరరావు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని పాల కేంద్రం మాజీ అధ్యక్షుడు కాట్రగడ్డ నాగేశ్వరరావు తెలిపారు. కొప్పోలు లోని టిడిపి కార్యాలయంలో పొనుగుపాటి కోటేశ్వరరావు 34వ వర్ధంతి సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొనుగుపాటి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచి బెజవాడ శ్రీరామమూర్తి, మాలంపాటి రంగారావు, ఎస్‌సి సెల్ నాయకుడు గద్దల వెంకటేశ్వర్లు, బిఎస్‌ఎన్‌ఎల్ విశ్రాంత ఉద్యోగి గోనుగుంట సుబ్బారావు, ఘట్టంనేని శ్రీనివాసరావు, సిపిఎం నాయకుడు బొడపాటి రాఘవరావు, మైనీడి రాము, హనుమంతరావు తదితరులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

**KANAKADURGA FINANCE LIMITED**

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్ : Opp.చుండూరు పెట్రోల్ బంక్, అద్దంకి బస్టాండ్, ఒంగోలు.
- బంగ్లారోడ్డు, భాష్యం స్కూల్ దగ్గర, అద్దంకి-523201

**బంగారు వేలం ప్రకటన**

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-10-2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 798.48 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

అథరైజ్డ్ ఆఫీసర్

**కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్**

H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

**ప్రకటన**

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.
అద్దంకి

**I.A.No:543/2018**
IN
**O.S.No: 09/2009**

BETWEEN :
గోగినేని సుధాకరరావు
...... పిటిషనర్/ 2వ ప్రతివాది
మరియు
1) మద్దిశెట్టి సుశీల ప్రసాద్
...... రెస్పాండెంట్ / వాది మరియు 1వ ప్రతివాది

**To**
బూదాటి వెంకట వీరాంజనేయులు S/o రంగనాయకులు, చిన్నగానుగపాలెం, అద్దంకి గ్రామం, అద్దంకి మండలం, అద్దంకి డిఎంసి.

పై నంబరు పిటిషన్ లో పై కోర్టు వారు మీకు ఎన్ని సార్లు పిటిషన్ నోటీసులు పంపినను మీరు తీసుకోకుండా ఇబ్బంది కలుగచేయు చున్నందున, పై కోర్టు వారు ఈ ప్రకటన ద్వారా నీకు నోటీసులు జారీ అగునట్లుగా ఉత్తర్వులు దయ జేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తేది: 31-10-2023 న ఉదయం 10.30 గంటలకు మీరు గాని, మీ తరుపున వకీలు గాని, పై కోర్టులో హాజరై తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకొనేది.

**వాయిదా : 31-10-2023**
**అద్దంకి**
**తేది: 04-10-2023** ఇట్లు

**అడుసుమల్లి నాగార్జునరావు**
బి.ఏ,బి.ఎల్
వాది తరపు న్యాయవాది,
అద్దంకి

**ప్రకటన**

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో.
అద్దంకి

**I.A.No: 30/2022**
IN
**O.S.No: 127/2010**

BETWEEN :
అబ్బూరి లక్ష్మి .....పిటిషనర్/ప్లయింటిఫ్
అండ్
నల్లూరి వీరయ్య మరియు 12 మంది
....... రెస్పాండెంట్స్ /డిఫేన్‌డెంట్స్

**To**
1) అడ్డాల శ్రీకాంత్ ( 12Th RESPONDENT)
S/o వెంకటేశ్వర్లు, వయస్సు 36 సంవత్సరాలు, గడియపూడి కాలనీ, గుండ్లపల్లి గ్రామం, మద్దిపాడు మండలం.
2) అడ్డాల సునీల్ ( 13Th RESPONDENT )
S/o వెంకటేశ్వర్లు గడియాపూడి కాలనీ, గుండ్లపల్లి గ్రామం, మద్దిపాడు మండలం.

పై నంబరు పిటిషన్ లో పై కోర్టు వారు మీకు ఎన్ని సార్లు పిటిషన్ నోటీసులు పంపినను మీరు తీసుకోకుండా ఇబ్బంది కలుగచేయుచున్నందున, పై కోర్టు వారు ఈ ప్రకటన ద్వారా పైన చెప్పిన పిటిషన్ నోటీసులు మీకు జారీ అగునట్లుగా ఉత్తర్వులు దయ చేసినారు.మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టులోతేది :30-10-2023 న ఉదయం 10.30 గంటలకు మీరు గాని, మీ తరుపున వకీలు గాని, హాజరై ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని తెలుసుకొనేది.

**వాయిదా : 30-10-2023**
**అద్దంకి**
**తేది: 04-10-2023** ఇట్లు

**అడుసుమల్లి నాగార్జునరావు**
బి.ఏ,బి.ఎల్
వాది తరపు న్యాయవాది,
అద్దంకి

**CHANGE OF NAME**

I, KOTU KIRAN KUMAR, S/o. VENKATA RAO, Resident of D.No. 54-1-3/1, Railpeta, 2nd Line, Near Nethaji Public School, Ongole, Prakasam Dist, AP. My Minor Daughter name changed from **KOTU YATHIKA (Old Name)** to **KOTU YAATHIKA (New Name)** for all further purpose.

**PASSPORT LOST**

Passport was lost in auto I was travelling from Mangamurudonka to Rtc Depo, Ongole bearing number is **H5155983** issued on the name of **JAMPALA VIJAYA LAKSHMI** D/O **JAMPALA SEETHA RAMAIAH** If anyone find it, please inform at the following mobile number immediately - **9963763440**

**KANIGIRI MUNICIPALITY**

**E-Procurement Tender Notice Roc.No. 884/2022/GF/E1, Dt. 04.10.2023**

**NIT. No. 60/2023-24 (3rd Call), 61/2023-24 (2nd call) & 62/2023-24 (2nd call)**

**General Fund 2023-24 Rs. 60.00 Lakhs**

Further details can be seen at 'e procurement Market place in www.apeprocurment.gov.in officer inviting bids Commissioner, Kanigiri Municipality Kannigiri, Andhra Pradesh.

**Ph: 9440418982**

**Sd/- xxxxxxxxxx**
**Commissioner,**
**Kanigiri Municipality**

ప్రజాశక్తి
గురువారం 5 అక్టోబర్ 2023



# పారిశుధ్య కార్మికుడిపై దాడి

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులపై దాడి చేసిన సంఘటన బుధవారం శింగరాయకొండ గ్రామపంచాయతీలో బుధవారం చోటు చేసుకుంది. పారిశుధ్య కార్మికుడు తగరం నరసింహ అనే వ్యక్తి ఉదయాన్నే పారిశుధ్య భాగంగా ట్రాక్టర్ మీద కూరగాయల మార్కెట్ వద్ద చెత్త సేకరణ చేస్తున్న సమయంలో కూరగాయల మార్కెట్ నిర్వాహకుడు వెంకరెడ్డి అనే వ్యక్తి చెత్త వేస్తున్న సమయంలో ట్రాఫిక్కు ఇబ్బందిగా ఉందని ఒక్క సెకండ్ ట్రాక్టర్ పక్కనబెట్టి చెత్త వేసుకుంటానని చెప్పాడు. ఈ క్రమంలో నరసింహపై వెంకారెడ్డి దాడి చేయడం జరిగింది. అక్కడ ఉన్న మిగతా పారిశుధ్య కార్మికులు అడ్డు తీయడంతో గొడవ ఆగింది. నరసింహ విషయాన్ని అందరూ కార్మికులకు చెప్పడంతో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు సహకారంతో పారిశుద్ధ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్కు వెళ్లి ఏఎస్ఐ మహబూబ్ బాషాకు ఫిర్యాదు చేశారు. సుమారు 50 మందికి పైగా పారిశుధ్య కార్మికులు అక్కడికి వెళ్లి ఫిర్యాదు చేసిన సమయంలో వెంటనే పోలీసులు వెంకారెడ్డిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. పారిశుధ్య కార్మికులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసి న్యాయం చేయాలని తెలిపి వారి విధులకు వెళ్లారు. వీరి వెంట బిల్ కలెక్టర్ రామయ్య, వార్డు సభ్యులు పడిదపు రవికుమార్, దావులూరి ఆదామ్, జాన్ కిషోర్, సవలం కోటేశ్వరరావు, నక్క శ్రీనివాసరావు, నక్క మాల్యాద్రి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

**అలా పిలిచారు ఇలా వదిలేశారు....**

పారిశుద్ధ కార్మికులపై దాడి చేసిన వెంకారెడ్డిని పారిశుద్ధ కార్మికులు ఉన్న సమయంలో పోలీసులు అలా పిలిపించి.. పారిశుధ్య కార్మికుల పోలీస్ స్టేషన్ నుంచి వెళ్లిపోయిన పది నిమిషాల్లో... అధికారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగంలోకి దిగి పోలీసులపై ఒత్తిడి పెంచడంతో పోలీసుల వెంకారెడ్డిని వదిలేశారు. అది తెలుసుకున్న పంచాయతీ కార్మికులు నిత్యం రోడ్డు మీద పనులు చేస్తున్న పారిశుధ్య కార్మికులను చంపేసినా ఇలాగే చేస్తారా అంటూ ఆగ్రహ వ్యక్తం చేశారు.

పోలీస్ స్టేషన్ వద్ద పారిశుధ్య కార్మికులు

**కఠిన చర్యలు తీసుకోవాలి...**

పారిశుధ్య కార్మికుడు తగరం నరసింహపై దాడి చేసిన వెంకరెడ్డిపై పోలీసుల కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు టంగుటూరు రాము డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులపై దాడి చేసిన వారిని ఎంతటి వారు అయినా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు అలా చేయని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఆలయ పూజారిపై కేసు నమోదు

**ప్రజాశక్తి-సిఎస్.పురం**

ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో హుండీలో దొంగతనానికి పాల్పడిన ఆలయ పరిచారకులు కెవి.నరసయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. గత నెల 18, 19వ తేదీలలో దేవస్థానంలోని హుండీలో నగదు దొంగిలించినట్లు సిసి కెమెరాలో రికార్డ్ కావడంతో ఆలయ అధికారులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

పెద్ద దోర్నాల మండలంలోని ఎరువుల దుకాణాలను సాధారణ తనిఖీలో భాగంగా బుధవారం అధికారులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో శ్రీ లక్ష్మి సాయి ట్రేడర్స్ దుకాణంలో రూ.4,38,866లు విలువ గల 28.530 మెట్రిక్ టన్నులు, శ్రీ శేషాద్రి ట్రేడర్స్ దుకాణంలో 13.000 మెట్రిక్ ఎరువులను అమ్మకాలు నిలుపుదల చేసినట్లు మండల వ్యవసాయాధికారి డి జవహర్‌లాల్‌నాయక్ తెలిపారు. మొత్తం 41.530 మెట్రిక్ ఎరువులు వీటి విలువ రూ. 6,65,626 అమ్మకాలు నిలుపుదల చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఏవో సంగమేశ్వరరెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## అనాథలకు అన్నదానం

**ప్రజాశక్తి-ఒంగోలు**

పేదలకు సహాయపడటమే అసలైన దైవత్వమని ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. బుధవారం న్యాయవాది పోకల వెంకట రామారావు మనవడు వెంకట రాఘవేంద్ర కార్తీక్ జన్మదిన వేడుకల సందర్భంగా అనాథలకు అన్నదానం ద్వారా నిర్వహించారు. మారెళ్ళ మాట్లాడుతూ తన మిత్రుడు మనవడైన కార్తీక్ పుట్టిన రోజు కేకుని స్థానిక రిమ్స్ ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో కట్ చేసి, అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో 300 మందికి పైగా అన్నదానం నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో కవి, రచయిత డాక్టర్ మొగిలి దేవ, శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి,నాగాంజనేయులు, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడు మృతి

**ప్రజాశక్తి- దొనకొండ**

వైసిపి మండల నాయకుడు, పెద్దన్నపాలెం పంచాయతీ సర్పంచి భర్త మిండాల నాగయ్య(50) బుధవారం పెద్దన్నపాలెం గ్రామంలోని ఆయన స్వగృహంలో అస్వస్థతకు గురై మృతి చెందాడు. నాగయ్య పంచాయతీ ఎన్నికల్లో భార్య మంగమ్మను బరిలో నిలిపి గెలుపొంది ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అనుచరుడిగా గుర్తింపు పొందాడు. నాగయ్య మృతిచెందిన విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు నాగయ్య మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించారు.

# బ్యాంక్ ఉద్యోగి హత్య కేసులో ముద్దాయిల అరెస్టు

**సుమారు 18 సంవత్సరాల తర్వాత పట్టుబడిన నిందితులు**

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

శింగరాయకొండలో పిడిసిసి బ్యాంకు ఉద్యోగి మన్నం ప్రసాద్‌నీ 2005 సంవత్సరంలో బ్యాంకులో ఉద్యోగం నిర్వహిస్తుండగా అప్పుడు నల్లమల నల్లత్రాచులు పేరుతో వచ్చి హత్య చేసిన కేసులో సుమారు 18 సంవత్సరాలు నుంచి తప్పించుకుని తిరుగుతున్న ముద్దాయిలు జెల్లా సత్యనారాయణ, ఎ.సత్యంలను బుధవారం శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ టి.శ్రీరాంలు అరెస్టు చేశారు. ఎస్పి మలికగర్గ్ స్వీయ పర్యవేక్షణలో, ఒంగోలు డిఎస్పి, వి.నారాయణస్వామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి 2005 సంవత్సరంలో శింగరాయకొండ గ్రామంలో పీడీసీసీ బ్యాంక్ వద్ద మన్నం దైవ ప్రసాద్‌ను హత్యగాబడిన ఘటనలో శింగరాయకొండ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెం.133/2005, యు/ఎస్ 120(బి) 302 ఆర్/డబ్ల్యు34 ఐపిసి కేసు నమోదు అయి ఉన్నది. సుమారు 18 సంవత్సరాల నుండి తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకున్న శింగరాయకొండ సీఐ, దాచేపల్లి రంగనాథ్, శింగరాయకొండ ఎస్సై, టి.శ్రీరాం, సిబ్బంది అయిన హెచ్ సీ.శ్రీమన్నారాయణ (శివ), హెచ్‌సీ రమేష్, పీసీ శ్రీనివాసరావు, పీసీ మహేష్‌లను ప్రకాశం జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

# యువకునికి ఉద్యోగం వచ్చేలా చర్యలు

- ఎఎస్ దినేష్ కుమార్
- డిఎం,హెచ్‌ఒకు కలెక్టర్ ఆదేశం

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకున్న యువకునికి ఉద్యోగం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ డిఎం,హెచ్ఒ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మిని ఆదేశించారు. కుటుంబానికి అవసరమైన ఆర్థిక సహాయం కూడా అందిస్తామని ఆ యువకునికి భరోసా ఇచ్చారు. కొనకనమిట్ల మండలం నాగి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వి. మార్తమ్మకు ఇద్దరు కుమారులు. భర్త చనిపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఆమె పెద్ద కుమారుడు శ్రీనివాసులు బిఎస్‌సి నర్సింగ్ చేశారు. అతనికి ఒక కిడ్నీ పూర్తిగా పాడయిపోయిందని, ట్రాన్స్ ప్లాంటేషన్ చేయించుకోవాలని వైద్యులు చెప్పడంతో ఇందుకు అవసరమైన సహాయం చేయాలని ఈ ఏడాది ఏప్రిల్‌లో వైఎస్ఆర్ ఈబిసి నేస్తం కార్యక్రమంలో పాల్గొనటానికి మార్కాపురం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడంతో మార్తమ్మ కిడ్నీని వైద్యులు ఆమె కుమారునికి ట్రాన్స్ ప్లాంటేషన్ చేశారు. ప్రస్తుతం కుమారుడు శ్రీనివాస్ కోలుకుంటున్నాడని, ఒక కిడ్నీతోనే ఉంటున్న తాను గతంలో మాదిరిగా శారీరక శ్రమ చేసే పరిస్థితి లేదని, తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బుధవారం కలెక్టర్‌ను కలిసి మార్తమ్మ విజ్ఞప్తి చేశారు కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందేలా చూస్తామని మార్తమ్మకు ధైర్యం చెప్పారు. ఆమె కుమారునికి వైద్య శాఖలో ఉద్యోగం ఇప్పిస్తామన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్‌ఒను ఆయన ఆదేశించారు. మార్తమ్మ, ఆమె కుమారులు కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌కు కతజ్ఞతలు తెలియజేశారు.

కలెక్టర్ దినేష్‌కుమార్‌తో శ్రీనివాసులు, తల్లి మార్తమ్మ

మృతి చెందిన సాయి

## యువకుడు హత్య

**ప్రజాశక్తి-రేపల్లె**

బాపట్ల జిల్లా, రేపల్లెలో మంగళవారం రాత్రి జరిగిన యువకుడి హత్య కలకలం రేపింది. పట్టణంలోని అరవపల్లి స్మశాన వాటిక రోడ్డులో యువకుడు దారుణ హత్యకు గురైయ్యాడు. మద్యం మత్తులో తోటి స్నేహితుడు విచక్షణ రహితంగా పొడిచి చంపినట్లు తెలుస్తోంది. పట్టణ సిఐ నజీర్ బేగ్ కథనం ప్రకారం పట్టణంలోని 24వ వార్డుకు చెందిన మేక రాములు, నాగమణి దంపతుల కుమారుడు సాయి(23), హత్యకు గురైయ్యాడు. సాయికి అతని స్నేహితుడు హర్ష కు మధ్య మూడు నెలల క్రితం చిన్న గొడవ జరిగినట్లు సమాచారం ఉందన్నారు. నిందితుడుగా భావిస్తున్న హర్ష ( బ్లేడ్ హర్ష) పట్టణంలోని జగనన్న కాలనీలో నివాసముంటునట్లు తెలిసిందన్నారు. హత్య కు పాత కక్షలు కారణం కావచ్చు అనే అనుమానం వ్యక్తం చేశారు. నిందితుడు కోసం పోలీసులు గాలిస్తున్నట్లను పట్టణ సిఐ నజీర్ బేగ్ చెప్పారు.

## పేకాట శిబిరంపై దాడి

**ప్రజాశక్తి-కొండపి**

పేకాట శిబిరంపై దాడి చేసిన సంఘటన కొండపి మండలంలోని కె.ఉప్పలపాడు గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ వై.వి రమణయ్య తెలిపిన వివరాల ప్రకారం కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన తొమ్మిది మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో వెంటనే ఆ స్థలానికి వెళ్లి పేకాట ఆడుతున్న వ్యక్తులను ఆదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.21,050 నగదు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గుండెపోటుతో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మృతి

**ప్రజాశక్తి -దొనకొండ**

పొదుపు గ్రూపుల మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గుడిమెట్ల గాలెమ్మ(46) గుండెపోటుకు గురై మృతి చెందిన సంఘటన బుధవారం స్థానిక వైకెపీ కార్యాలయంలో జరిగింది. అందిన వివరాల మేరకు వైసిపి కార్యాలయంలో పొదుపు మహిళలకు నిర్వహిస్తున్న శిక్షణ సమావేశంలో పాల్గొన్న గాలెమ్మ కొద్దిసేపటికి గుండెపోటుకు గురై ఒక్కసారిగా కుప్పకూలి అక్కడికక్కడే మృతిచెందారు. సమావేశంలో ఉన్న ఏపీఎం వెంకటేశ్వరరావు, సిబ్బంది, మహిళలు హుటాహుటిన వైద్యశాల వద్దకు తీసుకెళ్లగా ఆమె అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. గాలెమ్మ మృతిచెందిన సమాచారంతో జిల్లా ప్రాజెక్టు అధికారి టి.రవికుమార్, ఏరియా కో-ఆర్డినేటర్ వసుందరాదేవి, ఇతర సిబ్బంది, పొదుపు మహిళలు ఎర్రబాలెంలోని ఆమె స్వగృహంలో ఉన్న మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతిచెందిన గాలెమ్మకు భర్త, కుమారుడు కలరు.

గుడిమెట్ల గాలెమ్మ (ఫైల్)

## 35వ సారి రక్తదానం

**కొమరోలు :**మండలంలోని నల్లగుంట్ల గ్రామానికి చెందిన చల్లా అశోక్‌రెడ్డి అనే యువకుడు 35సార్లు రక్తదానం చేసి రికార్డు సృష్టించాడు. నంద్యాలలోని కేవిఆర్ ఆసుపత్రిలో బనగానపల్లెకు చెందిన 13సంవత్సరాతల సందీప్ అనే బాలుడికి డెంగ్యూ జ్వరం కారణంగా అత్యవసరంగా రక్తకణాలు అవసరం కావడంతో అశోక్‌రెడ్డి నంద్యాల బ్లడ్ సెంటర్‌లో రక్తకణాలు ఇచ్చారు. ఇప్పటి వరకు 35 సార్లు రక్తదానం, 4సార్లు రక్తకణాలు ఇచ్చానని మునుముందు కూడా రక్తదానం చేస్తానని అశోక్‌రెడ్డి తెలిపారు. యువకులు అందరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆపదలో ఉన్న వారిని రక్తమిచ్చి ప్రాణాలను కాపాడాలని యువతకు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కరణం వెంకటేష్

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**ప్రజాశక్తి - చీరాల**

నాణ్యతా ప్రమాణాలతో సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని వైసిపి ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అధికారులకు సూచించారు. త్వరితగతన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. మండలంలోని పిట్టువారిపాలెం, బుర్లవారిపాలెం పంచాయతీలలో రు.18లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. సుమారు రు.18లక్షలతో రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ప్రతి గ్రామంలో రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ మండల ఇన్చార్జి బుర్ల సాంబశివరావు, బుర్ల చిన్నవెంకటేశ్వర్లు, పిట్టు బాలయ్య, గవిని యానాదిరావు, మాజీ ఉపసర్పంచి గవిని నారాయణ, దేవరపల్లి అబ్రహం, బోయిన స్వాములు పాల్గొన్నారు.

వాడరేవులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న కొండయ్య

## జనసేన ఆఫీసుకు వెళ్లిన కొండయ్య

**ప్రజాశక్తి - చీరాల**

రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న రావాలన్నా, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాలన్న టిడిపితోనే సాధ్యమని టిడిపి ఇన్చార్జ్ ఎంఎం కొండయ్య అన్నారు. మండలంలోని వాడరేవులో జనసేన కార్యాలయాన్ని ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తున్న చంద్ర బాబుపై అక్రమంగా కేసులు బనాయించారని అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షంపై కుట్రలు పన్నుతుందని అన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఇంటింటికి తిరిగి కక్ష పూరితంగా చంద్రబాబు అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ విధించిన విధానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు. వైసీపీ కుట్రలను వివరిస్తూ, భవిష్యత్తు భరోసా గ్యారెంటీ పథకాల పై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గూడూరు శివరామప్రసాదు, మామిడాల శ్రీనివాసరావు, హనుమ కొండ కిషోర్, ఉగ్గిరాల మార్కండేయులు, టిడిపి వాడరేవు నాయకులు బొందు గురవయ్య, గరికిన చిన్న పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్‌కు సీమంతం చేస్తున్న డిఎస్‌పి

## మహిళా కానిస్టేబుల్‌కు సీమంతం

**ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్**

స్థానిక పోలీసు స్టేషన్‌లో మహిళా కానిస్టేబుల్‌గా పని చేస్తున్న పి త్రివేణికి స్టేషన్ ఆవరణలో బుధవారం సీమంతం నిర్వహించారు. చీరాల డిఎస్పి ఎస్ ప్రసాదరావు మాట్లాడుతూ పోలీసు స్టేషన్‌లో సిబ్బందికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం శుభ పరిణామమని అభినం దించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ వి సూర్యనారాయణరావు, ఎస్ఐ షేక్ నాయబ్ రసూల్ సమక్షంలో స్టేషన్ సిబ్బంది, మహిళ పోలీసులు, చిన్నగంజాం, పర్చూరు ఎస్సైలు పాల్గొని త్రివేణిని ఆశీర్వదించారు.

# జగనన్న సురక్షతో ఇంటి వద్దనే ఆరోగ్య పరీక్షలు

పౌష్టికాహార స్టాల్ పరిశీలిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున అన్నారు. స్థానిక అద్దేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సురక్ష శిబిరం నిర్వహించారు. ప్రభుత్వం నిరుపేదలకు ఉచితంగా వైద్య అందించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రవేటు వైద్యశాలలో వెల రూపాయల విలువైన పరీక్షలు జగనన్న సురక్ష వైద్యశిభిరంలో ఉచితంగా పొందవచ్చని అన్నారు. శిబిర ప్రాంగణంలో అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో భట్టిప్రోలు సెక్టార్ పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఆయన పరిశీలించారు. స్వతంగా తయారు చేసిన వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో డాక్టర్ సిహెచ్ రామలక్ష్మి, డిఎల్ పద్మజ, శ్రీనివాసరావు రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి టి ఉదయభాస్కరి, సర్పంచ్ ధారా రవికిరణ్మయి, వైసిపి మహిళా నాయకురాలు గాలి అరవింద, పిఎసిఎస్ చైర్ పర్సన్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు, గుమ్మడి సాంబశివరావు, ఎఎంసి డైరెక్టర్ కొతరపు శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ బుర్లే రాంప్రసాద్, ఎంఈఓ నీలం దేవరాజ్, ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖర్, తాహాశీల్దారు దూళిపూడి వెంకటేశ్వరరావు, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న వైసిపి ఇన్‌ఛార్జి కృష్ణచైతన్య

**పంగులూరు :** జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలందరి ఆరోగ్యం సంరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని వైసీపీ ఇన్చార్జి, శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. మండలంలోని ముప్పవరం పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం కోరుకుంటుందని చెప్పారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి గత 4సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. నిబద్ధతగా అమలు చేశారని అన్నారు. ప్రతి ఇంటికి డాక్టర్ వచ్చి ప్రతి వ్యక్తిని పలకరించే విధంగా చేశాడని అన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. వైసిపి ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజాదరణ పొందుతుంటే ప్రతిపక్ష చంద్రబాబు నాయకత్వంలో టిడిపి నేతలు వైసిపిని బలహీనపరిచే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అక్రమాలు చేసి ప్రజాధం రూ.కోట్లు దండుకుని జైలుకెళ్లిన చంద్రబాబు నిజాయితీపరుడని మాట్లాడటం హస్యాస్పదం అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. అవినీతి, అక్రమాలలో టిడిపి మునిగిపోయిందని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రసాదు, ఎంపీడీవో రామాంజనేయులు, మండల ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రౌతు సాంబశివరావు పాల్గొన్నారు.

**ఇంకొల్లు :** మండలంలోని ఇడుపులపాడు సచివాలయంలో జగనన్న సురక్ష ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ బండారు సుమతి ప్రారంభించారు. శిబిరంలో డాక్టర్ అంజలి, శ్రవణ్, సజన్ విజయన్, రాజేష్ 472మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రమేష్‌బాబు, ఎంపిడిఓ రాజ్యలక్ష్మి, ఇఓఆర్‌డి శ్రీనివాసరావు, కార్యదర్శి శేషగిరిరావు, సిహెచ్ఓ కోటేశ్వరరావు, పిహెచ్ఎన్ సహస్ర, సూపర్‌వైజర్లు మౌళి, ప్రభావతి పాల్గొన్నారు.

ఇంకొల్లులో వైద్యశిభిరం ప్రారంభించిన సర్పంచి సుమతి

మాట్లాడుతున్న జెడ్‌పి డిప్యూటి సిఇఒ హనుమంతరావు

**చిన్నగంజాం :** జగనన్న సురక్ష వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సిహెచ్ హనుమంతరావు కోరారు. మండలంలోని మోటుపల్లి పంచాయితీ అడవీధిపాలెంలో జడ్పీ హైస్కూల్ నందు జగనన్న సురక్ష వైద్యశిభిరం బుధవారం నిర్వహించారు. 107రకాల మందులను ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. 500మందికి వివిధ రకాల వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వ్యాధి తీవ్రతను బట్టి ఉన్నత హాస్పటల్‌లకు సిఫార్సు చేశారు. ఇంకొల్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తల్లులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె స్వరూపారాణి, వేణుగోపాలకృష్ణమూర్తి, ఐసిడిఎస్ సిడిపిఓ తిరుమలశెట్టి ఝాన్సీ, సూపర్వైజర్ వాణిశ్రీ, డాక్టర్లు కె కీర్తి సరోజ్, బి నాగేంద్ర, డి షణ్ముఖశ్రీ, పిల్లల వైద్యులు రవి ప్రకాష్ ప్రజలకు వైద్యసేవలు అందించారు. సర్పంచి ఎం సాంబశివరావు, ఎంపీటీసీ కె గోవిందు పాల్గొన్నారు.

మందులు పంపిణీ చేస్తున్న ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య

**నగరం :** మండలంలోని పూడివాడలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాన్ని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య బుధవారం ప్రారంబించారు. ప్రజల ఆరోగ్య భద్రతే సీఎం వైఎస్ జగన్ ధ్యేయమని ఎంపిపి అన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభించారని అన్నారు. పేదలు అనారోగ్యం కారణంగా అప్పులు పాలు కాకూడదనే ఉద్దేశంతో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీని అమల్లోకి తెచ్చారని, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేశారని అన్నారు. పేదలు అనారోగ్యం భారిన పడ కూడదనే ఉద్దేశంతో ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అనుభవజ్ఞులైన వైద్యులు ప్రజల ఇళ్లకు వెళ్లి వైద్యపరీక్షలు చేసి మందులు అందజేస్తున్నారని అన్నారు. మెరుగైన వైద్యం అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స, మందులు అందిస్తారని అన్నారు. శిభిరంలో 411మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఉన్నత వైద్యం కోసం 18మందిని జిల్లా వైద్యశాలకు సిఫార్సు చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పాగోలు సుజాతవెంకటేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పధ్యాల బుల్లియ్య, ఎంపీటీసీ మన్యం పద్మావతి శివయ్య, ఉపసర్పంచ్ జాలాది సునీల్ కుమార్ పాల్గొన్నారు.

**నిజాంపట్నం :** జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిభిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని ఎంపిపి మోపిదేవి విజయనిర్మల, వెంకట హరనద్‌బాబు అన్నారు. స్థానిక షాదీఖానాలో జగనన్న సురక్ష వైద్యశిభిరం బుధవారం ప్రారంభించారు. రోగులకు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారిని జిల్లా ఆస్పత్రులకు రిఫర్ చేశారు. హృద్రోగులు, కరోనా వంటి మహమ్మారి వ్యాధులు బారిన పడిన అనారోగ్య పీడితులను ఇటీవల మెరుగైన వైద్య సహాయం కోసం కార్పొరేట్ ఆస్పత్రులకు రిఫర్ చేసి ఆరోగ్యశ్రీ ద్వారా అతి తక్కువ ఖర్చులతో వైద్యం అందజేశారని గుర్తు చేశారు. శిభిరంలో డాక్టర్ గోపినాథ్, సుభాషిణి, ప్రణవి, విశాల్ వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో సీడీపీఓ అనసూయ, ఈఓపిఆర్డీ, సూపర్ వైజర్ ప్రసూన, సర్పంచ్ కట్టా పోలేరమ్మ, ఎంపీటీసీ నాజార్ ఖాన్ పాల్గొన్నారు.

నిజాంపట్నంలో వైద్యపరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

**వేటపాలెం :** ప్రజల అవసరాలు తెలుసుకొని నెరవేర్చుతున్న సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు కోరారు. మండలంలోని కొత్తపేట 3వ సచివాలయంలో జగనన్న సురక్ష వైద్యశిభిరాన్ని బుధవారం నిర్వహించారు. వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాల్స్ ను ఆయన తిలకించారు. ప్రస్తుతం ప్రజలకు విద్యా, వైద్యం అత్యంత ఖరీదైపోయిందని అన్నారు. సామాన్య ప్రజలకు రెండిటిని చేరువ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి వేటపాలెం మండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, మాజీ సర్పంచ్ చుండూరు వాసు, జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషల్ ఆఫీసర్ జె దెబోరా, ఎంపీడీఓ రూతమ్మ, ఎపిఎం శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్ శాంసన్, వేటపాలెం జెసిఎస్ ఇంచార్జీ లేళ్ల శ్రీధర్, మారుబోయిన పాపారావు, శర్మ, డక్కుమల్ల రమేష్, పాకల శ్రీను, చింతలపూడి తులసి రామ్, జమ్మి బాబీ, మారుబోయిన గోపి పాల్గొన్నారు.

వైద్యశిభిరాన్ని పరిశీలిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

**చీరాల :** జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వైసిపి ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు కోరారు. మండలంలోని గవినివారిపాలెం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను ఆయన బుధవారం ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రిజిస్ట్రేషన్ల విభాగం, డాక్టర్లు పరిశీలించే విభాగం, రక్త నమూనాల సేకరణ కౌంటర్, హెల్ప్ డెస్క్, లేబరేటరీ, ఔషధాల విభాగాలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించే ప్రత్యేక విభాగాలను పరిశీలించారు. పేదలకు రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారని అన్నారు. పెద్ద జబ్బులు ఉంటే అలాంటి వారిని గుర్తించి పెద్ద ఆసుపత్రులకు సిఫార్సు చేసి ఉచిత వైద్యం ప్రభుత్వమే అందిస్తుందని అన్నారు. అవసరమైన వారికి ఉచితంగానే ఆపరేషన్లు చేస్తారని అన్నారు. ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా ఉండాలని అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ శిబిరంలో సుమారు 270మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి, ప్రత్యేక అధికారి ఎస్‌కె అబ్దుల్ సత్తార్, తహాశీల్దారు జీవిగుంట ప్రభాకరరావు, ఎంపిడిఒ కె నేతాజీ, మెడికల్ ఆఫీసర్ సిహెచ్ శ్రీదేవి, ఇఓఆర్‌డి బి మురళి బాపూజీ, డిప్యూటీ తహాశీల్దారు సురేష్, పంచాయతీ కార్యదర్శి కుమారి, ఎం నీలిమ, వైద్యులు పాల్గొన్నారు.

# పొగాకును కోటా మేరకే పండించాలి

## కొండెపి వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్

మాట్లాడుతున్న సునీల్‌కుమార్

ప్రజాశక్తి-కొండెపి

పొగాకు బోర్డు వారు అనుమతించిన మేరకే రైతులు పొగాకు పంట వేసుకోవాలని కొండెపి వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ రైతులకు సూచించారు. బుధవారం వేలం కేంద్రంలో పొగాకు పంట నియంత్రణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణాధికారి మాట్లాడుతూ బోర్డు వారు అనుమతించిన మేరకు పంట వేయాలని, ఏ పరిస్థితుల్లోనూ అధిక విస్తీర్ణంలో నాటడం, అధికంగా పండించడం చేయరాదన్నారు. కౌలు భూములు అద్దె బ్యారనులో పొగాకు సాగు లాభదాయకం కాదు కనుక సొంత భూములు, బ్యారనులు ఉన్నవారు మాత్రమే పొగాకు సాగు చేయడం శ్రేయస్కరం అని అన్నారు. పొగాకుతోపాటు వివిధ రకాల ప్రత్యామ్నాయ పంటలైన కంది, మిరప, శనగ పండించడం ద్వారా ప్రతి కూల వాతావరణ మరియు మార్కెట్లో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చన్నారు. పొగాకు బోర్డు మరియు సిటిఆర్ఐ శాస్త్రవేత్తలు సిఫార్సు చేసిన అధిక దిగుబడినిచ్చే వంగడం వలన మాత్రమే సాగుకు ఎంచుకోవాలని లేని యెడల వారి యొక్క లైసెన్సు పునరుద్ధరణ నిలుపుదల చేయబడుతుందన్నారు. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ మేనేజర్ వెంకటరావు మాట్లాడుతూ పొటాష్ ఎరువులు వాడటం వల్ల పొగాకు నాణ్యత గణనీయంగా పెరుగుతుందన్నారు. క్రిమిసంహారక మందులు వాడకాన్ని వీలైనంతగా తగ్గించుకొని సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ గ్రేడింగ్ అధికారి టి.సాయికుమార్ పాల్గొన్నారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశే లక్ష్యం: బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయడమే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి లక్ష్యమని జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రారంభం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఆరోగ్య సురక్ష ద్వారా రాష్ట్రంలోని మొత్తం జనాభాకు నాణ్యమైన ఆరోగ్యాన్ని అందించే పథకం ప్రారంభించిన మొదటి ముఖ్యమంత్రి జగనన్న అన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ఆయన లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా

మందులు అందజేస్తున్న బూచేపల్లి, డాక్టర్ జవహర్

మందుల పంపిణీని మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.జవహర్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చల్లా అంకులు, వైసిపి పట్టణ అధ్యక్షులు కె శేఖరరెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఎస్‌కె ఫజులుల్లా, కౌన్సిలర్లు, వైద్యులు పాల్గొన్నారు.

**పర్యవేక్షించిన యాదాల**

స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏపి ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్ కుమార్ పాల్గొని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా మెడికల్ క్యాంపులు నిర్వహించిన ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లను ఆయన అభినందించారు. ప్రజలు సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అశోక్‌బాబుకు అందని సమాచారం

## - అధికారులను నిలదీసిన అనుచరులు - ఏపిఎంపై డిపిఎం ఆగ్రహం

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అధికారులు చేపట్టిన సబ్సిడీతో కూడిన పలు సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో కొండెపి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబుకు సమాచారం అందించకపోవడం ఏమిటని అశోక్ బాబు అనుచరులు పలువురు అధికారులను నిలదీశారు. బుధవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో టంగుటూరు మండలంలో దాదాపు రూ 2.10 కోట్ల విలువైన సబ్సిడీ పథకాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక వెలుగు అధికారులు వైసిపి ఇన్చార్జి అశోక్ బాబుకు సమాచారం అందించలేదని పలువురు జిల్లా కలెక్టర్ సమక్షంలోనే అధికారులను నిలదీయడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ బాబు స్థానిక అధికారులతో మాట్లాడుతూ తామేమీ వివాదాస్పద వ్యక్తులం కాదని, ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమంలో అధికార పార్టీ నియోజకవర్గ నేతగా ఉన్న తనకు సమాచారం ఇవ్వకపోవడంలో మీ ఉద్దేశం ఏమిటని ఏపిఎం హనుమంతరావును ప్రశ్నించారు. పక్కనే ఉన్న డిపిఎం డేవిడ్ ఇది సరికాదని, పద్ధతి మార్చుకోవాలని ఏపిఎం హనుమంతరావుకు హితవు పలికారు. అనంతరం కార్యక్రమం ముగిసి అందరూ వెళ్ళిపోయిన తరువాత డిఆర్‌డిఎ పిడి తేళ్ళ రవికుమార్ మాట్లాడుతూ కొండెపి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఈ కార్యక్రమం జరగాల్సిన నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమం జరపాలని సమావేశం పెట్టి మరీ పిడి రవికుమార్ వెలుగు సిబ్బందిని ఆదేశించడం గమనార్హం.

తూమాడు దేవాలయంలో ధర్నా చేస్తున్న రైతులు

# కౌలురైతులకు బ్యాంకు రుణాలివ్వాలి

## కౌలురైతుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి-కొండెపి

జరుగుమల్లి మండలం, తూమాడు గ్రామంలో దళితులు సాగు చేస్తున్న దేవాదాయ భూములకు కౌలు గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకు ద్వారా పంట రుణాలు ఇవ్వాలని కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య డిమాండ్ చేశారు. బుధవారం తూమాడులో కౌలు రైతులతో వి.బాలకోటయ్య మాట్లాడుతూ 14 మంది దళిత రైతులు 28 ఎకరాలలో భూములను సాగు చేస్తున్నారని, వీళ్లకి ఇంతవరకు గుర్తింపు కార్డు ఇవ్వలేదన్నారు. ఈ గుర్తింపు కార్డు ఉంటే బ్యాంకు ద్వారా రుణాలు, పంట ఈ క్రాపు పంటల బీమా నష్టపరిహారం మొదలైనటువంటి సౌకర్యాలు కౌలు రైతుల పొందవచ్చునన్నారు. రైతు భరోసా కూడా వస్తుందని, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రభుత్వ ఆదుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అందువల్ల వెంటనే కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని, బ్యాంకు ద్వారా పంట రుణాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం సచివాలయం విఆర్‌వోతో మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల కన్వీనర్ వి.మోజస్, గ్రామ కౌలు రైతులు కె.బ్రహ్మయ్య, లక్ష్మయ్య, కె.నారాయణరావు పాల్గొన్నారు.

## 'ఉపాస్' డాక్టర్ ఉప్పలపాటికి

# అరుదైన గౌరవం

ప్రజాశక్తి-ఒంగోలు

డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసులు

ఇంటర్నేషనల్ ఏషియన్ - పసిఫిక్ కాన్ఫరెన్స్‌లో హెచ్‌పిబి శస్త్రచికిత్స మరియు కాలేయ మార్పిడిలో సాంకేతిక పురోగతిపై, ప్యాంక్రియాటైటిస్ శస్త్రచికిత్సల్లో సాంకేతిక పురోగతిపై అంతర్జాతీయ దిగ్గజాలతో ముఖాముఖి సమావేశాలు బెంగుళూరులో నిర్వహించారు. ఈ ముఖాముఖి సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల నుంచి వచ్చిన సర్జన్లు పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు నుంచి సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ అండ్ ల్యాపరోస్కోపీ సర్జన్ డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసులు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. ఉప్పలపాటి శ్రీనివాసులు న్యాయనిర్ణేతగా వ్యవహరించడం ఉపాస్ హాస్పిటల్‌కు ఎంతో గర్వకారణమని హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసులుని ఉపాస్ వైద్య బందం అభినందించారు.

వైద్యపరీక్షలు చేస్తున్న యాదాల

# ఉచిత వైద్యం జగనన్నతోనే సాధ్యం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

పేదలందరికీ నాణ్యమైన కార్పొరేట్ వైద్యం సీఎం జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమని ఆరోగ్యశ్రీ ప్రత్యేకాధికారి యాదాల అశోక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నిడమానూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి.. మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను, పరందామిరెడ్డి, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

# టిడిపి దీక్షకు మద్దతుగా ర్యాలీ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు నిరసిస్తూ చదలవాడ గ్రామంలో నిరాహార దీక్ష చేస్తున్న మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్యచౌదరికి మద్దతుగా నాగులుప్పలపాడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహిళలతో ర్యాలీ నిర్వహించారు. దీక్షా శిబిరంలో వీరయ్య చౌదరికి పూలమాలవేసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మాజీ పాలకేంద్రం డైరెక్టర్ చుండూరు నాగేశ్వరరావు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గూడూరు యూస్వీరాణి, తెలుగుదేశం నాయకులు ఉప్పుటూరు హరినాథ్, మాజీ సర్పంచ్ గొల్లపూడి సుబ్బయ్య, ఉప్పుటూరు వెంకటేష్, కట్టా సందీప్ పోలినేని శ్రీనివాసరావు, బెల్లం సుబ్బారావు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మద్దతుగా సంతకాలు పెడుతున్న దృశ్యం

**దీక్షకు ఆలపాటి సంఘీబావం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం దేశవ్యాప్తంగా అమలవుతుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం వైయస్ రాజారెడ్డి రాజ్యాంగాన్ని వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని మాజీ మంత్రి ఆలపాటి రాజా విమర్శించారు. బుధవారం నాగులుప్పలపాడు మండలం చదలవాడ గ్రామంలో మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరి చేపట్టిన నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బి ఎన్.విజయకుమార్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ళ మనోజ్, ఒంగోలు మార్కెటింగ్ మాజీ ఛైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి సాయిబాబా మాజీ సర్పంచ్ నెప్పల కృష్ణమూర్తి, మాజీ పాలకేంద్రరావు డైరెక్టర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కాలువ నిర్మాణం చేపడతాం..

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని హనుమాన్ నగర్‌లో మురుగు ఇంటి ముందు ఉండటంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని ఇటీవల కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమంలో తన్నీరు లక్ష్మీ అనే మహిళ భోరున విలపించి.. విన్నవించారు. దీంతో ఎండిఓ షేక్ జమీఉల్లా వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి బుధవారం నాడు హనుమాన్‌నగర్‌ను సందర్శించి కాలువ పరిస్థితి పరిశీలించారు. సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టి కాలువలు వేయకపోవడం వలన ఆ ప్రాంతంలో ప్రతి ఇంటి ముందు మురుగునీరు ఉండి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించారు. దీంతో ఎండిఓ షేక్ జమీఉల్లా, వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి వెంటనే కాలువల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ

# 380 మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి-కొండెపి

స్వచ్ఛత స్వరాజ్‌లో భాగంగా కొండెపి మండలంలోని 19 పంచాయితీలకు 380 మొక్కలను గ్రామ సంఘాలకు అందించడం జరిగిందని ఏపియం యం.రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఏపియం మాట్లాడుతూ 19 పంచాయితీలో పంచాయితీకి 20 మొక్కలు చొప్పున పంపిణీ జరిగిందని వాటిని ఆయా పంచాయితీలలో నాటించడం కూడా జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

విజయకుమారి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వెంకటేష్

## కరణం వెంకటేష్ పరామర్శ

**ప్రజాశక్తి - వేటపాలెం**

మండలంలోని పాపాయిపాలెంకు చెందిన మద్దిన విజయ కుమారి దశదిన కర్మకు వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు బుధవారం హాజరయ్యారు. విజయ్ కుమారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వైసిపి వేటపాలెం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, చీరాల అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండల సభ్యులు పులి వెంకటేశ్వర్లు, పులి హరికృష్ణ, వైసిపి జిల్లా జనరల్ సెక్రటరీ రొండా భరత్, ఆవుల అశోక్ పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న ఎపిఎం శ్రీమన్నారాయణ

## సమైక్య ద్వారా సేవా కార్యక్రమాలు

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

మండల సమైక్య ద్వారా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఎపిఎం శ్రీమన్నారాయణ తెలిపారు. మండల సమైక్యలో పనిచేసే సిబ్బందికి బుధవారం రెండో రోజు శిక్షణ ముగిసింది. ఆర్థిక సామాజిక అంశాలతో పాటు బాల్య వివాహాల నిర్మూలన, కార్మిక వ్యవస్థ నిర్మూలన, కిషోర్ బాలికల పోషణ, అందిస్తున్న పోషకాహార అంశాలు వివరించారు. సంపూర్ణ మద్య నిషేధం, జీవనోపాధి, పుస్తక నిర్వహణ, సంఘ సమావేశాలు వంటి అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వీటిని మండల సమైక్య కార్య నిర్వహణ సభ్యులతో పాటు యానిమేటర్లు కూడా పర్యవేక్షణ చేయాల్సి ఉందని తెలిపారు. కార్యక్రమంలో సిసిలు హనోకు, సాంబశివరావు, రజని, మండల సమైక్య అధ్యక్షురాలు కర్రా స్వరాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

దళిత నేతలతో మాట్లాడుతున్న విక్టర్ ప్రసాద్

## అంబేద్కర్ విగ్రహం తొలగించేది లేదు

**ప్రజాశక్తి - చెరుకుపల్లి**

స్థానిక ఐలాండ్ సెంటర్లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎట్టి పరిస్థితుల్లో తొలగించనీయమని ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ఎం విక్టర్ ప్రసాద్ అన్నారు. ఐలాండ్ సెంటర్లో 32ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తొలగించేందుకు అధికారులు ప్రయత్నించారు. దీనిని దళిత నాయకులు వ్యతిరేకిస్తు ఆందోళన చేశారు. వారిపై అధికారులు బెదిరింపులకు పాల్పడటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత యువతపై బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడారు. అవసరమైతే విషయాన్ని సిఎం దృష్టికి తీసుకువెళ్తానని పేర్కొన్నారు. ఆందోళన చేస్తున్న దళిత సంఘాల ప్రతినిధులతో మాట్లాడారు. విగ్రహాన్ని తొలగించకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట దళిత ప్రతినిధులు, చెరుకుపల్లి తహశీల్దారు బి వెంకటేశ్వర్లు, మంచాల విజయ్, కిషోర్ బాబు, సిద్ధార్థ, మురళి పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమ పాలన

### సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

దేశంలోనే సంక్షేమ పాలన అందిస్తున్న ఏకైక రాష్ట్రం, సిఎం జగన్మోహన్ రెడ్డి అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. సంక్షేమ పాలన కోసం ఆయనను మళ్లీ సిఎంగా గెలిపించుకోవాలని కోరారు. స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఆంధ్రప్రదేశ్లో జగనే ఎందుకు కావాలి? అనే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సభకు మర్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. అన్ని సామాజిక వర్గాలకు అవసరమైన సంక్షేమ పథకాలను అడగకుండానే ఇస్తున్న జగన్‌ను మళ్లీ గెలిపించాలని కోరారు. చేతి వృత్తుల వారికి సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థికంగా చేయూత నందిస్తూ బలోపేతం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు ఏది అవసరమో దానిని ముందుగానే గుర్తించి అమలు చేస్తున్న జగన్ పట్ల ప్రజలు విశ్వాసం కలిగి ఉన్నారని అన్నారు. ఎలాంటి అవినీతికి అవకాశం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేసే విధంగా చేశారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి డివి లలిత కుమారి, జడ్పిటిసి టి ఉదయభాస్కరి, మండల అధ్యక్షులు కె పిచ్చయ్య శాస్త్రి, సర్పంచ్ ధార రవికిరణ్మయి, మహిళా నాయకురాలు గాలి అరవింద, సొసైటీ చైర్ పర్సన్లు చిన్న బుజ్జి, గుమ్మడి సాంబశివరావు, నాయకులు మల్లేశ్వరరావు, చెన్నయ్య, బాలాజీ పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

**యద్దనపూడి :** మండలంలోని తనుబొద్దివారిపాలెంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. పర్చూరు వైసిపి ఇంచార్జీ ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వివరించాలని కోరారు. ఎంపిటిసిలు, జెడ్పిటిసి, గృహ సారథులు, మండల కన్వీనర్లు, సర్పంచులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి లక్ష్మి నారాయణమ్మ, సర్పంచ్ అన్నపూర్ణమ్మ, దొడ్డ బ్రహ్మానందం, ముప్వా రాంబాబు, ధూళిపాల వేణు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆమంచి కృష్ణమోహన్

# మత్స్య సాగుబడి పథకంపై అవగాహన

**ప్రజాశక్తి - బాపట్ల రూరల్**

స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో బాపట్ల పరిధిలోని మత్స్యకారులకు వైఎస్ఆర్ మత్స్య సాగు బడి పథకంపై మత్స్య సహాయకులు గొరికపూడి మరియదాసు, అంకిరెడ్డి అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం గురించి వివరించారు. మత్స్యకార స్టేట్ డైరెక్టర్ కన్నా మామిడియ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న 75శాతం సబ్సిడీని మత్స్యకారులు ఉపయోగించుకొని జీవన ప్రమాణాలు మెరుగుపర్చుకోవాలని కోరారు. మత్స్యకారులకు గతంలో 40శాతం ఉన్న సబ్సిడీని 75శాతానికి పెంచటానికి మత్స్యశాఖ మంత్రి ఎంతో కృషి చేశారని తెలిపారు. కాబట్టి ఆయనకు ఎంతో ఋణపడి ఉన్నామని తెలిపారు. బాపట్ల మెరైన్ సిఐ సుబ్బారావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం మత్స్యకారులకు సబ్సిడీపై అందిస్తున్న సముద్ర రక్షణ పరికరాలను తీసుకొని సురక్షితంగా వేట చేసుకుంటూ తద్వారా మీ జీవనోపాధిని మెరుగుపర్చుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో ఇంజిన్, బోటు, వల రూ.5లక్షల పథకానికి 40శాతం సబ్సిడీతో పాటు ఎఫ్‌డిఎస్ పథకం ద్వారా 35శాతంతో కలిపి మొత్తం 75శాతం సబ్సిడీతో కలిపి ఇస్తున్నారని తెలిపారు. మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్లు, ఇన్లాండ్ సొసైటీ డైరెక్టర్ చేప సోమయ్య, సాగర్ పాల్గొన్నారు.

మత్స్య సాగుబడిలో మాట్లాడుతున్న మరియదాసు

# ఘనంగా భారతి కళాశాల వార్షికోత్సవం

**ప్రజాశక్తి - చీరాల**

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఒకటవ పట్టణ సిఐ సోమశేఖర్ అన్నారు. స్థానిక భారతి డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. కళాశాల డైరెక్టర్ మన్నేపల్లి బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన సభలో విద్యారంగంలోనే కాకుండా విద్యార్థుల అన్నీ రంగాలలో రాణిస్తూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఉన్నత చదువుతో మంచి ఉద్యోగాలు సంపాదించాలని సూచించారు. తమకు తాముగా మంచి భవిష్యత్తును పొందే విధంగాచదువుపై దృష్టి సారించాలని అన్నారు. విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో బ్రతకాలంటే సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతిభావంతులుగా తయారవ్వాలని అన్నారు. వార్షికోత్సవ సందర్భంగా ఆయనను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మేజర్, డాక్టర్ తోట రోశయ్య, టి భూపేంద్ర, ఎం బ్రహ్మయ్య, ప్రిన్సిపాల్ యు జయశంకర్ ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ జె అనురాధ, సంజీవ్ కుమార్, రమేష్, డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సిఐ సోమశేఖర్‌ను సన్మానం చేస్తున్న విద్యార్థులు

# నేడు ఉచిత వైద్యశిబిరం

**ప్రజాశక్తి - అద్దంకి**

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ప్రేమ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ యాజమాన్యం ఒక ప్రకటనలో కోరారు. నేడు స్థానిక బంగాళా రోడ్డులోని భాష్యం స్కూలు ఎదురుగా ఉదయం 10 గంటల నుండి మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోగులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా చేస్తామని తెలిపారు. వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి ప్రత్యేక డిస్కౌంట్ ధరలోనే కళ్లజోళ్ళు అందిస్తామన్నారు. వైద్య శిబిరాన్ని అద్దంకి, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9550637417నెంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

# అసంపూర్తిగా ఆరోగ్య కేంద్ర భవనం

**ప్రజాశక్తి - సంతమాగులూరు**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలు శిథిలావస్థకు చేరింది. దీంతో ప్రభుత్వం నాడు నేడు ద్వారా నూతన భవన నిర్మాణానికి రూ.165లక్షల నిధులు మంజూరు చేసింది. 2020లో ఆరోగ్య కేంద్రానికి వైసిపి ఇన్ చార్జి బాచిన కృష్ణ చైతన్య శంకుస్థాపన చేశారు. రెండు సంవత్సరాలలో ఆరోగ్య కేంద్రం భవనం పూర్తికావాల్సి ఉంది. కానీ మూడు సంవత్సరాలు దాటినా 70శాతం నిర్మాణ పనులు పూర్తి కాలేదు. భవన నిర్మాణ పనులను అయ్యప్ప కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ భవనం శ్రీధర్‌రెడ్డి చేపట్టారు. నిధులు విడుదలలో ఆలస్యం కావడంతో నిర్మాణ పనులు నిలిచిపోయినట్లు తెలుస్తుంది. నూతన ఆరోగ్య కేంద్రం పూర్తి కాకపోవడంతో శిథిలావస్థలో ఉన్న భవనంలోనే విధులు నిర్వహించవలసి వస్తుందని డాక్టర్లు, వైద్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు ఓపి 100 నుండి 200 వరకు రోగులు వస్తుంటారు. ఈ ఆరోగ్య కేంద్రంలో పరీక్ష గదులు, ఓపి విభాగం, అత్యవసర సేవల గదులపై పెచ్చులు ఊడి ఇనుప చువ్వలు వేలాడుతున్నాయి. వర్షం వస్తే జలమయం అవుతుంది. నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేసి వైద్య సేవలు ప్రారంభించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నిర్మాణం అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య కేంద్ర భవనం

# అరెస్టుకు నిరసనగా టిడిపి దీక్షలు

**ప్రజాశక్తి-చీమకుర్తి**

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం నిరాహార దీక్షలు కొనసాగాయి. స్థానిక ఆంధ్రాబ్యాంకు ప్రక్కన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంతనూతలపాడు మండలం మంగమూరు నుంచి భారీ ఎత్తున మహిళలు తరలివచ్చి దీక్షలలో కూర్చున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ పాల్గొని మాట్లాడారు. అన్యాయానికి, న్యాయానికి జరిగే ధర్మయుద్ధంలో న్యాయమే గెలుస్తుందన్నారు. చంద్రబాబు వైపు న్యాయం ఉందని, ఆయన కడిగిన ముత్యంలా బయటికి వస్తారన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు మన్నం ప్రసాద, కాట్రగడ్డ రమణయ్య, ఉన్నం సుబ్బారావు, గొల్లపూడి సుబ్బారావు, మద్దినేని హరిబాబు, జి రాఘవరావు, బొమ్మినేని రామాంజనేయులు, యడ్లపల్లి రామబ్రహ్మం పాల్గొన్నారు.

దీక్షలో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

# వినూత్నంగా టిడిపి నిరసన దీక్షలు

అద్దంకిలో కళ్లకు గంతలు కట్టుకుని గడ్డి తింటూ నిరసన

వేమూరు దీక్షలో మాట్లాడుతున్న నక్క ఆనందబాబు

కారంచేడులో నిరసన దీక్షలో మహిళలు

**ప్రజాశక్తి - అద్దంకి**

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా నిరాహార దీక్ష బుధవారం 21వ రోజు నిర్వహించారు. పశు గ్రాసం నోట్లో పెట్టుకుని కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. దీక్షా శిబిరంలో నాయకులు మాట్లాడుతూ సిఎం జగన్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆరోపించారు. పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని అక్రమంగా అరెస్టులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మండల స్థాయి నుండి రాష్ట్ర, దేశ ఇతర దేశాలలో టిడిపి నాయకులు, అభిమానులు నిరసన ప్రకటించడం హర్షనీయమని అన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ నాయకులు చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు, స్టాలిన్, నాయుడు పాల్గొన్నారు.

బాపట్ల దీక్షా శిభిరంలో టిడిపి ఇన్‌ఛార్జి నరేంద్రవర్మ

**బాపట్ల :** చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో రిలే నిరాహార దీక్ష బుధవారం చేశారు. దీక్షకు జనసేన గుంటూరు జిల్లా కార్యదర్శి బండారు హుస్సేన్ రావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ నాలుగేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని పక్కన పెట్టి అక్రమ కేసులతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. తనకు అంటుకున్న అవినీతి మరకలు అందరికి అంటించాలని జగన్ అనుకుంటున్నారని అన్నారు. 16నెలలు తాను జైల్లోఉన్నాడు కాబట్టి చంద్రబాబును కనీసం కొన్ని రోజులైనా జైల్లో ఉంచాలనే దుర్మార్గపు ఆలోచనతో అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. మళ్లీ రామరాజ్యం రావాలంటే టిడిపికి మద్దతు పలకాలని కోరారు. జనసేన గుంటూరు జిల్లా కార్యదర్శి బండారుపల్లి హుస్సేన్ రావు మాట్లాడుతూ టిడిపి, జనసేన కలసి రాబోయే రోజుల్లో వైసిపిని చిత్తూగా ఓడిస్తామని అన్నారు.

**భట్టిప్రోలు (వేమూరు) :** రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, సైకో జగన్ ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. వేమూరులో బాబుతో నేను అనే నినాదంతో బుధవారం రిలే నిరాహార దీక్ష చేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డికి బాగా పిచ్చి ముదిరిపోయిందని అన్నారు. పిచ్చి చేష్టలు చేసే సిఎం ఈ రాష్ట్రానికి పనికిరాడని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి గుణపాఠం చెబుతారని అన్నారు. టిడిపిని గెలిపిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు పెరిగాయని అన్నారు. విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుం టున్నారని అన్నారు. జనసేన, టిడిపి కలయికతో జగన్‌కు, వైసిపి నేతలకు వెన్నులో వణుకు పుట్టిందన్నారు. ప్రతిపక్ష నేతలు, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టుకున్నా భయపడే ప్రసక్తి లేదని అన్నారు. ఎన్ని కేసులు పెడితే టిడిపికి అంత లాభం చేకూరుతుందని అన్నారు. అనంతరం దీక్షాపరులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమిం పజేశారు. కార్యక్రమంలో రేపల్లె మాజీ ఎంఎల్ఎ ము మ్మనేని వెంకటసుబ్బయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సాయి బాబా, నాయకులు మైనేని మురళీకృష్ణ, కనగాల మధు సూధన ప్రసాద్, జొన్నలగడ్డ విజయబాబు పాల్గొన్నారు.

**కారంచేడు :** చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్ ను వ్యతిరేకిస్తూ స్థానిక టిడిపి కార్యాలయం వద్ద 26వ రోజు నిరసన దీక్షలు చేశారు. ఎఎంసి మాజీ ఛైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి మాట్లాడారు. వైసీపీ కక్ష సాధింపు పద్ధతి మానుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో తగిన ఫలితం అనుభవిస్తారని అనినారు. చంద్రబాబు నిర్దోషిగా త్వరలో ప్రజల్లోకి వస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు కంభంపాటి నరేంద్ర, మహిళా నాయకులు పాతూరి ఆదిలక్ష్మి, వార్డు మెంబర్ పివి సురేష్, ఈశాలే, బొడావుల శివ, గన్, రామచంద్రరావు, ఉల్, పద్మా, శివరాం, బోయన శ్రీను, ఉమ, పోతిని హైమ, శారద, మీరా, కొంగర సరసా పాల్గొన్నారు.

దీక్షా శిభిరంలో మాట్లాడుతున్న ఎంఎం కొండయ్య

**చీరాల :** బైపాస్ రోడ్డు లోని టిడిపి కార్యాలయం వద్ద చంద్రబాబు అరెస్టుకు నిరసనగా దీక్షలు నిర్వహించారు. టిడిపి ఇంచార్జి ఎంఎం కొండయ్య మాట్లాడారు. అక్రమ అరెస్టులు, వైసిపి నియంత్రత్వ పోకడలు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. బుధవారం నాటి 22వ రోజు రిలే నిరాహార దీక్షలో చీరాల మండలం కావూరివారి పాలెం, వేటపాలెం మండలం అనుమల్లిపేటకు చెందిన టిడిపి కార్యకర్తలు కూర్చున్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, కొత్తపేట ఉప సర్పంచి కౌతరపు జనార్ధనరావు, బాపట్ల పార్లమెంటు అధికార ప్రతినిధి డేటా నాగేశ్వరరావు, తెలుగు యువత నాయకులు ఉసురుపాటి సురేష్, బిట్రా చైతన్య, షేక్ ఫర్హాన, వెంకటేష్, షేక్ రజాక్, గరికిన చిన్న, కీర్తి ప్రసాద్, చౌటుపల్లి రాజు, బాలాజీ, నవీన్, ప్రదీప్ పాల్గొన్నారు.

**పర్చూరు :** చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ టిడిపి స్థానిక కార్యాలయంలో బుధవారం రిలేనిరాహార దీక్షలు చేశారు. పెద్ద సంఖ్యలో వృద్ధులు కూర్చున్నారు. బాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులతో టిడిపిని ఏమీ చేయలేరని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిదే విజయమని అన్నారు. కార్యక్రమంలో ఉషారాణి, రోశమ్మ, బ్రహ్మం, హరిబాబు, ఝాన్సీ, శీను, మార్టూరు టిడిపి కార్యాల యంలో జరిగిన నిరసన దీక్షలో ఇందుర్తి ఏడుకొండలు, ప్రభు దాసు, నాగేశ్వరావు, ఆదినారా యణ పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా

**పొన్నూరు మున్సిపల్ మాజీ ఛైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత**

**ప్రజాశక్తి - చీరాల**

టిడిపి సీనియర్ కార్యకర్త మెట్ల సాంబశివరావు బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పొన్నూరు మున్సిపల్ మాజీ ఛైర్మన్, టిడిపి సీనియర్ మహిళా నాయకురాలు డాక్టర్ సజ్జ హేమలత పరామర్శించారు. సాంబశివరావు మృదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. టిడిపి కార్యకర్తల కుటుంబాలకు అన్నివేళలా అండగా ఉంటుందని అన్నారు. మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

నివాళి అర్పిస్తున్న హేమలత

తొలి ఛైర్మన్ వెలగపూడి సుబ్బారావుకు ఘన నివాళి

## చిరస్మరణీయుడు వెలగపూడి

**ప్రజాశక్తి - బాపట్ల**

ప్రథమ మున్సిపల్ ఛైర్మన్‌గా పట్టణ అభివృద్ధికి పటిష్టమైన పునాదులు వేసిన బాపట్ల తొలి మున్సిపల్ ఛైర్మన్ వెలగపూడి సుబ్బారావు స్మరణీయులని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయి బాబు అన్నారు. వెలగపూడి సుబ్బారావు 66వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని చంద్రకళ పార్కులోని వెలగపూడి విగ్రహానికి పూల మాలవేసి బుధవారం నివాళులర్పించారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు వెలగపూడి విశేష కృషి చేశారని అన్నారు. సుప్రసిద్ధ న్యాయవాదిగా, వితరణశీలిగా ఖ్యాతికెక్కారని అన్నారు. సరస్వతి స్మారక పాఠశాల, అర్బన్ బ్యాంక్, ఎవివి ఉన్నత పాఠశాల, రోటరీ క్లబ్ వంటి సంస్థలకు వ్యవస్థాపకులుగా సేవలందించారని అన్నారు. ఆయన త్యాగం నిరుపమానమైనదని అన్నారు. ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏవివి ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అధికారులకు సమస్య వివరిస్తున్న గ్రామస్థులు

## స్తంభాలు మార్చాలని ఆందోళన

**ప్రజాశక్తి - చెరుకుపల్లి**

గ్రామంలో రహదారుల అభివృద్ధికి అడ్డుగా ఉన్న కొన్ని కరెంటు స్తంభాలను మార్చాలని అధికారులను రెండు నెలలుగా వేడుకుంటున్న స్పందించడం లేదని బలుసులపాలెం గ్రామస్తులు బుధవారం చెరుకుపల్లిలో ఆందోళన నిర్వహించారు. స్థానిక విద్యుత్తు ఏడిఈ కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేశారు. గ్రామస్తులు ఆందోళన చేయడంతో ఇన్చార్జి ఏడిఈ హరి ప్రసాద్ ఆందోళనకారులతో మాట్లాడారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విధులలో నిర్లక్ష్యం వహించిన లైన్‌మెన్ కోటేశ్వరరావుపై చర్యలకు సిఫార్సు చేస్తానని హామీ ఇచ్చారు. అవసరమైన పనులకు దరఖాస్తు చేయాలని ఆందోళనకారులకు సూచించారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న ఎఒ బాలజీ

## అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

**ప్రజాశక్తి - చెరుకుపల్లి**

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి టి బాలాజీ గంగాధర్ అన్నారు. మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను బుధవారం తనిఖీ చేశారు. స్టాకు వివరాల రికార్డులను పరిశీలించారు. రికార్డులు ఎప్పటికప్పుడు సక్రమంగా ఉంచాలని సూచించారు. రైతులకు విక్రయించిన వాటికి సంబంధించిన బిల్లులు తప్పకుండా ఇవ్వాలని ఆదేశించారు. అధిక ధరలకు విక్రయించినట్లుగా తెలిసినా, ఫిర్యాదులు వచ్చినట్లయితే షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని పేర్కొన్నారు.

# యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

**ప్రజాశక్తి - నగరం**

మండలంలోని ధూళిపుడి నార్త్ గ్రామంలో రైతు భరోసా కేంద్రం సందర్శించి పోలంబడి నిర్వహించారు. వ్యవసాయ అధికారి వేమూరి రమేష్ బాబు వరి పంటను పరిశీలించారు. ప్రస్తుతం వరి పంటలో ఆకు చుట్టు పురుగును గమనించారు. దీని నివారణకు క్లోరిపైరిపాస్ 300ఎంఎల్ 1ఎకరానికి, ఏసిపెట్ 300గ్రాములు 1ఎకరానికి 200లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చెయ్యాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అందించే పదకాలు అర్హులైన రైతుకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేలా రైతులకు రైతుభరోసా కేంద్రంలో అందుబాటులో ఉండి సలహాలు సూచనలు ఇవ్వాలని, పంట నమోదు చేసుకున్న రైతుకు ఇకెవైసి ఖచ్చితంగా చేసుకోవాలని తెలిపారు. రైతులు పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంటనష్టం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ పొందవచ్చని చెప్పారు. పంట అమ్ముకోవడానికి నమోదు చేసుకుని ఉంటే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు. సున్నవడ్డీ పంట రుణాలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. పిఎం కిసాన్ పథకంకి అర్హులైన రైతులు, నగదు జమ అవుతున్న రైతులతోపాటు అర్హత ఉండి పిఎం కిసాన్ పదకం నగదు పడని వాళ్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మీసేవ, సిఎఫ్‌సి సెంటర్లలో పొలం పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు, ఆధార్‌కి లింక్ అయిన మొబైల్ నెంబర్ తీసుకుని వెళ్ళి ఇకెవైసి తప్పనిసరి సరిగా చేయించుకోవాలని అన్నారు. ఇకెవైసి చేయించుకుంటేనే ప్రభుత్వ పథకాలు, ఆర్థిక సహాయం బ్యాంకు కాతాల్లో జమవుతాయని చెప్పారు. రైతు బరోసా కేంద్రాల్లో సిబ్బంది సహాయం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి కె హేమామృతం, ఎఇఒ కె నాగ శ్రీనివాసరావు, గ్రామ వ్యవసాయ సహాయకుడు కె నాగవీరవరప్రసాద్ పాల్గొన్నారు.

రైతులకు సూచనలిస్తున్న ఎఒ రమేష్‌బాబు

మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

సంక్షేమం, అభివృద్ధి కోసం

# మళ్లీ జగనే సిఎం కావాలి

మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-చుండూరు

దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పరిపాలనలో వినూత్నంగా అధికార యంత్రాంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళుతూ సత్వరం ప్రజా సేవలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డినే రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం వలివేరు గ్రామంలోని కళ్యాణ మండపంలో ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అంటే? కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రతి గడపగడపకు ప్రభుత్వం వెళ్తుంది కాబట్టి సచివాలయ జేసిఎస్ కన్వీనర్లు, గహసారథులు, వాలంటీర్లు అందరూ కలిసి గడప గడపకు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించాలని అన్నారు. నాలుగు నెలల్లో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి గతంలో చంద్రబాబు పరిపాలనకు ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పరిపాలన ఎలా ఉందనేది ప్రజలకు పోల్చి చెప్పాలని సూచించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను పలకరించాలని కోరారు. మరలా మరల జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. వైసిపీ ప్రభుత్వం ఏర్పాటు చేసుకునేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ నెల 7నుండి 9వరకు ఈ కార్యక్రమం గడప గడపకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో చుండూరు మండల అధ్యక్షులు, వలివేరు సర్పంచ్ గాదె శివరామకష్ణరెడ్డి, జడ్పిటిసి దాట్ల సౌజన్య, ఎంపీపీ జాలాజి రూబేన్, చుండూరు సర్పంచ్ అప్పిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ అన్నపురెడ్డి వీరారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ జేసిఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# నూతన పరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహం

కలెక్టర్ రంజిత్‌బాషా

పరిశ్రమ ప్రారంభోత్సవంలో కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు, నూతన పరిశ్రమలను ప్రోత్సహించడంలో ముందుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.బుధవారం జిల్లాలోని అద్దంకి నియోజకవర్గం బొడ్డువానిపాలెం గ్రామం వద్ద శర్వాణి బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ శంఖు స్థాపనను వర్చువల్ విధానంలో తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల కలెక్టరేట్ స్పందన హాల్ నుండి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ పోతుల సునీత, గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హేన్రీ క్రిస్టినా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా లోని బొడ్డువానిపాలెం వద్ద స్థాపించబడుతున్న శర్వాణి బయోఫియల్ పరిశ్రమ జిల్లాకి తలమానికంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో పర్యావరణహిత పరిశ్రమ గా నిర్మితమవుతున్న ఈ సంస్థ వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. రూ 220 కోట్లతో స్థాపితం అవుతున్న ఈ పరిశ్రమ ద్వారా నేరుగా 200 మంది పరోక్షంగా మరో 100 మందికి ఉపాధి లభించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.ముఖ్యంగా రైతుల పాలిట కల్పవల్లిగా ఈ పరిశ్రమ రూపుదిద్దుకోనుందని, తినడానికి వీలులేని నూకలు, తడిసిన, విరిగిన ధాన్యం, మొక్కజొన్న ముడిపదార్థాలుగా ఈ పరిశ్రమ నిర్వహించబడుతుందని తద్వారా ఈ ప్రాంత రైతులందరికీ గిట్టుబాటు ధర లభించనుందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా రోజుకు 200 కిలో లీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తారని, రోజుకి 530 టన్నుల మొక్కజొన్న, 444 టన్నుల నూకలు, తడిసిన బియ్యం, తినడానికి వీలు లేని నూకలు ముడిపదార్థాలుగా అవసరం ఉందన్నారు.

ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా 50 కిలోమీటర్ల పరిసరాలలో మొక్కజొన్న రైతులకు, రైసుమిల్లర్లకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఆకాంక్షించారు.ఈ పరిశ్రమ ఉత్పత్తి చేసే ఇథనాల్ కు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నందున, పరిశ్రమ లాభాలను ఆర్జించి ప్రగతి పథంలో ముందుకు వెళుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే రోజులలో పెట్రోలియం ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా ఇథనాల్ ను వినియోగించేందుకు కేంద్రం వ్యూహం సిద్ధం చేస్తున్నందున ఈ పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.ఈ పరిశ్రమలో ఉత్పత్తి అయ్యే ఇథనాల్ ను సురారెడ్డి పాలెం వద్ద ఉన్న ఇండియన్ ఆయిల్ కంపెనీకి విక్రయిస్తారు. ఇండియన్ ఆయిల్ కంపెనీకి వారు పెట్రోల్ లో 10 శాతం ఇథనాల్ ను బ్లెండింగ్ చేస్తారు. తద్వారా క్రూడ్ ఆయిల్ దిగుమతులు తగ్గడంతోపాటు, వాయు కాలుష్యం కూడా కొంతమేర తగ్గుతుంది. భవిష్యత్తులో 50 శాతం వరకు ఇథనాల్ ను వినియోగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. అంతే కాకుండా ఈ పరిశ్రమ ద్వారా వచ్చే సహా ఉత్పత్తులు పశువుల దాణా, చేపలు, రొయ్యలకు దాణా తయారీ పరిశ్రమలకు ముడి సరుకుగా పనికివస్తుంది.ఈ కార్యక్రమంలో శర్వాణి బయోఫియల్స్ ప్రతినిధులు కొపనాతి సాయి వెంకట్ కుమార్, శంకర్ రెడ్డి, బాపట్ల జిల్లా పరిశ్రమల అధికారి ఎన్ మదన్మోహన శెట్టి, సహాయ సంచాలకులు సి సూరిబాబు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ గోపికష్ణ, డిటిసిపిఓ గురవారెడ్డి, డిహెచ్ఓపి జనమ్మ, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వివి రామకష్ణ, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బివి రత్నగుప్త, యువ పారిశ్రామికవేత్తలు పిన్నిబోయిన శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్షను వినియోగించుకోవాలి

కలెక్టర్ పి.రంజిత్‌బాషా

డాక్టర్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-కర్లపాలెం

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. బుధవారం కర్లపాలెం మండలం పేరలి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష మాట్లాడుతూ జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అన్ని పంచాయతీల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజల కు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ముందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను జిల్లా కలెక్టర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం జగనన్న సురక్ష కిట్స్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి చేతుల మీదుగా ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ,జిల్లా పంచాయతీ అధికారి దాసరి రాంబాబు, సర్పంచి మల్లెల వెంకటేశ్వర్లు (ఆదాం), మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ సీతారామరెడ్డి, జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ యాల్లావుల ఏడుకొండలు, నాగేశ్వర్ రెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతుసంఘం ప్రతినిధులు

మల్లవరం రిజర్వాయర్

# సమస్యలు పరిష్కరించండి

- కలెక్టర్‌కి రైతు సంఘం ప్రతినిధి వర్గం వినతి
- జంగిల్ క్లియరెన్స్ చేయిస్తామని కలెక్టర్ భరోసా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గుండ్లకమ్మ నదిపై నిర్మించిన మల్లవరం రిజర్వాయర్ సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిది వర్గం కలెక్టర్‌ను కోరారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, ఉపాధ్యక్షులు ఎస్‌కె మాబు, సహాయ కార్యదర్శి జుజ్జూరి జయంతి బాబు మాట్లాడుతూ ప్రాజెక్ట్ 3వ గేటు కొట్టుకుపోయి సంవత్సరం దాటినా ఏర్పాటు చేయకపోవటం రైతులకు తీవ్ర నష్టమని తెలిపారు. గతంలో ఎస్‌ఇ ఇచ్చిన హామీ మేరకు రైతులు ప్రాజెక్ట్ కింద 10 వేల ఎకరాలకు పైగా మిరప నాటారని, ఎకరాకు లక్ష రూపాయల వరకు ఖర్చు చేశారన్నారు. వర్షాలకు ప్రాజెక్ట్‌లోకి నీరు వచ్చినా కాలువలలో జమ్ము, చిల్ల చెట్లు పెరగటంతో నీళ్ళు కిందకు పోవని తెలిపారు. వెంటనే కాలువలలో జంగిల్ క్లియరెన్స చేయాల్సి అవసరం ఉందన్నారు. మల్లవరం ప్రాజెక్ట్‌కకు నాగార్జున సాగర్ నుంచి 5 టిఎంసిల నీటిని అధికారికంగా కేటాయింపు చేయాలని, ఇందుకు చొరవ తీసుకోవాలని కోరారు. వర్షాలు సరిగా లేక మెట్ట పైర్లు కాపాడుకోవటానికి 2 టిఎంసిల సాగునీటిని ప్రాజెక్ట్‌లోకి వదలాలని కోరారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పందిస్తూ ఇప్పటికే ప్రాజెక్ట్‌కు ప్రభుత్వం కొంత నిధులు కేటాయించిందని తెలిపారు కాలువలలో జంగిల్ క్లియరెన్స్ పరిశీలించటానికి పర్యటన చేస్తామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కనపర్తి సుబ్బారావు, దాసరి ఆంజనేయులు, సూదనగుంట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని జయించడమే ప్రభుత్వ లక్ష్యం

కలెక్టర్ దినేష్‌కుమార్

కోళ్లను పంపిణీ చేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-టంగుటూరు

రాష్ట్రంలోని నిరుపేదలంతా పేదరికాన్ని జయించడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ అన్నారు. జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ వైఎస్సార్ క్రాంతి పథం, టంగుటూరు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద సబ్సిడీలతో కూడిన పలు పథకాలను కలెక్టర్‌తో పాటు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు లబ్ధిదారులకు అందజేశారు. వైఎస్సార్ పెరటి కోళ్ల పథకం కింద 100 పెరటి కోళ్ల యూనిట్లను లబ్ధిదారులకు అందజేశారు. వైఎస్సార్ వందన పథకంలో భాగంగా రూ.50 వేలు విలువచేసే మూడు రకాల కుట్టుమిషన్ల యూనిట్లను 12 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పీఎంఈజీపి పథకం కింద 8 మంది లబ్ధిదారులకు రూ.60 లక్షలు విలువచేసే టెంట్ హౌస్, డీ జే, తదితర యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకు రుణాలు మంజూరు చేయించారు. జగనన్న బడుగు వికాసం పథకం కింద స్థానిక అంబేద్కర్ నగర్‌కు చెందిన దేవరపల్లి రాముకు రూ.10 లక్షల విలువచేసే కారును 45 శాతం సబ్సిడీతో రూ.5.5 లక్షలకే బ్యాంకు రుణం ద్వారా కారు తాళాలను లబ్ధిదారుడికి అందజేశారు. ఏడు పొదుపు సంఘాలకు రూ.1.30 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను లబ్ధిదారులకు అందించారు. కార్యక్ర మంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ల రవికుమార్, డీపీఎంలు పంది డేవిడ్, సుబ్బారావు, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ సనిత, ఏపిఎం టి హనుమంతరావు, సిబ్బంది పాల్గొన్నారు.